క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



కబాడీగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

ఏలూరు (టూటౌన్): అంగన్‌వాడీ కేంద్రాల ప్రీ స్కూల్‌లో ఆట, పాట, కథల ద్వారా చదువుపై ఆసక్తి కలిగేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం మౌనిక తెలిపారు. స్థానిక కబాడీగూడెం-2 అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఐదేళ్లు నిండిన చిన్నారులకు సోమవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మౌనిక మాట్లాడుతూ మూడేళ్లు నిండిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పి.హైమావతి, టి.సుకన్య, బి.స్వర్ణలత, ఎస్ నాగమణి, మంగమ్మ, సీయోను కుమారి తల్లిదండ్రులు జె.తేజభవాని, సుమలత, రామలక్ష్మి, కె.మల్లేశ్వరి పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీనివాసుని దివ్యకల్యాణ మహోత్సవాలు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయానికి దత్తత దేవాలయమైన లక్ష్మీపురంలోని శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీనివాసుని దివ్య కల్యాణ మహోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈనెల 30న స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారు, కుమార్తెలుగా చేసి, ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. మే 1న ధ్వజారోహణ, 2న ఎదుర్కోలు ఉత్సవం, 3న రాత్రి 7 గంటలకు స్వామివారి తిరుకల్యాణ మహోత్సం నిర్వహిస్తామని ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు. 4న తిమ్మాపురంలో గరుడోత్సవం, 5న శ్రీ చక్రవార్యోత్సవం, ధ్వజావరోహణ, 6న రాత్రి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.

విలీన గ్రామాల్లో ప్రగతి పరుగు

- రూ.96 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం
- సర్వత్రా హర్షం

ఏలూరు రూరల్: ఏలూరు కార్పొరేషన్ విలీన గ్రామాల్లో అభివృద్ధిపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో విలీన గ్రామాల్లో రూ.96 కోట్ల ఖర్చు చేశారు. ప్రతి ఇంటి ఎదుట సీసీ రోడ్డు, ప్రతి వీధిలో పక్కా డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేశారు. సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ క్లినిక్‌ల భవనాలు నిర్మించారు. వెంకటాపురం, చొదిమెళ్ల, శనివారపుపేట, సత్రంపాడు, పోణంగి, కొమడవోలు, తంగెళ్లమూడి గ్రామాల్లో 285 పనులు చేశారు. 97 కిలో మీటర్ల విస్తీర్ణంలో రూ.51 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. రూ.45 కోట్లతో మరో 156 పనులు పూర్తి చేశారు. 120 కిలో మీటర్లు డ్రెయినేజీ నిర్మించారు.

కాలనీలకు ప్రాధాన్యత

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు. వైఎస్సార్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మించారు. డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటుచేశారు. కొత్తూరు ఇందిరమ్మ కాలనీ ఫేస్-1, ఫేస్-2లో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. ఈ కాలనీలో టీడీపీ హయాంలో గుంతల రోడ్లపై రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోయి ఏది గొయ్యో, ఏది గొయ్యో తెలియక నానా అగచాట్లు పడ్డారు. మురుగునీరు నిల్వ ఉండి దోమల ప్రబలి ప్రజలు విషజ్వరాల బారిన పడ్డారు. ఈ సమస్యలు అన్నింటికీ వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టాక పరిష్కరించింది. గవరవరం చెరువు గట్టు పరిసరాల్లో సుమారు వెయ్యి మీటర్ల భారీ డ్రెయినేజీ నిర్మించారు. కొమడవోలు ఇందిరమ్మ కాలనీలో 15 కిలో మీటర్ల మేరకు సీసీ రోడ్లు నిర్మించారు. చొదిమెళ్ల ప్రధాన రోడ్డు విస్తరించి, రెండు వైపులా డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేశారు. గ్రామ చెరువు నుంచి శివారు వరకు సీసీ, బీటీ రోడ్లను అభివృద్ధి చేశారు. దీంతో వాహనచోదకులు రాకపోకలు సజావుగా సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో విద్యుత్ సమస్యలకు చెక్ పడింది. పరిసరాల్లో ఇళ్లు, పంట చేలు, తోటలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కావడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పోణంగి సచివాలయం



చొదిమెళ్లలో నిర్మించిన రోడ్డు, డ్రెయినేజీ



వైఎస్సార్ కాలనీలో నిర్మించిన డ్రెయినేజీ

రోడ్లు అభివృద్ధి చేశారు



ఐదేళ్ల క్రితం మా కాలనీలో సరైన రోడ్డు లేదు. ఆటో ఎక్కాలంటే, ఏ గోతులో పడుతుందోనని భయం. ఆటోలు సైతం నడిచేవి కాదు. వర్షాకాలం వచ్చిందంటే నరకమే. వర్షపునీటితో రోడ్లు నిండిపోయేవి. ఎక్కడ గొయ్యి ఉందో తెలిసేది కాదు. నరకం లాంటి కాలనీని అభివృద్ధి చేశారు. అన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించారు. ఇప్పుడు సాఫీగా వెళ్లి రావచ్చు. ఎలాంటి భయం లేదు. లెక్కలేనన్ని ఆటోలు తిరుగుతున్నాయి. ఇప్పుడు 30 నిమిషాల్లో మార్కెట్‌కు వెళ్లి రావచ్చు.

– సీహెచ్ రమాభారతి, వైఎస్సార్ కాలనీ

డ్రెయినేజీ మెరుగు పడింది



గతంలో చిన్నపాటి వర్షం వస్తే వెంకటాపురం మొత్తం నీటితో మునిగిపోయేది. మురుగు నీరు బయటకు పారేది కాదు. ఎక్కడబడితే అక్కడ మురుగు నీరు నిలిచిపోయేది. వర్షాకాలంలో దోమలు ఉధృతి ఎక్కువగా ఉండేది. పిల్లలు, వృద్ధులు జ్వరాల బారిన పడేవారు. ఇప్పుడా పరిస్థితి మారింది. కాలనీలో డ్రెయినేజీ ఏర్పాటు చేశారు. ఇంటిలో మురుగు సాఫీగా బయటకు పోతోంది. కాలనీ ఇప్పుడు పరిశుభ్రంగా ఉంది. అందరం ఆరోగ్యంగా ఉంటున్నాం. అభివృద్ధి బాగా జరిగింది.

– పులి కళ్యాణిరావు, వెంకటాపురం

సచివాలయం కట్టారు



మా కాలనీలో సచివాలయ భవనం నిర్మించారు. గతంలో ఏ సమస్య పరిష్కరించాలన్నా, సంక్షేమ పథకం కావాలన్నా ఏలూరు తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం చుట్టూ తిరిగేవాళ్లం. ఇప్పుడా సమస్య లేదు. సచివాలయానికి వెళ్లి సమస్య చెబితే పరిష్కరిస్తున్నారు. సంక్షేమ పథకాలన్నీ సచివాలయం నుంచే అందిస్తున్నారు. గతంలో కాలనీలో కాపురం ఉండాలంటే భయపడేవారు. ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషితో మా కాలనీ బాగుపడింది.

– యడ్ల లక్ష్మి, వైఎస్సార్ కాలనీ

ఎమ్మెల్యే నానికి కృతజ్ఞతలు



గతంలో పంచాయతీ పరిధిలో ఉన్న వెంకటాపురంలో అభివృద్ధి పనులు చేపట్టింది లేదు. ఏలూరు కార్పొరేషన్‌లో విలీనమైన తర్వాత ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేక దృష్టి పెట్టారు. 15వ డివిజన్‌లో రూ.18 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రధాన డ్రెయినేజీతో పాటు సీసీ రోడ్లు నిర్మించారు. కాలనీలో పేదలకు ఉచితంగా కుళాయి కనెక్షన్ ఏర్పాటుచేశారు. అన్ని సదుపాయాలూ కల్పించారు. దీంతో కాలనీలో నివాసం సౌకర్యవంతంగా ఉంది. ఆళ్ల నానికి ప్రజలు రుణపడి ఉన్నారు.

– తంగెళ్ల రాము, కార్పొరేటర్, 15వ డివిజన్

'చంద్రబాబును ముస్లింలు నమ్మే పరిస్థితి లేదు'



ఎమ్మెల్యే నానిని అంజుమన్ అధ్యక్షులు, వ్యాపార సంస్థల సంఘం సభ్యులు

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు మేలు జరిగిందని, మరోసారి ఆయనే ముఖ్యమంత్రి కావాలని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏలూరు అంజుమన్ అధ్యక్షుడు మహ్మద్ సులేమాన్ ఆధ్వర్యంలో ఏలూరు నగరంలోని మాంసం దుకాణదారుల సంఘం సభ్యులు, ముస్లిం మైనార్టీ పెద్దలు ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతు ప్రకటించారు. చంద్రబాబు కూటమితో రాబోయే కాలంలో జరిగే ప్రమాదాన్ని ముస్లింలు ముందే గుర్తించాలని, బీజేపీతో జత కట్టిన చంద్రబాబును ముస్లింలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా పేదలకు సంక్షేమాన్ని అందిస్తుంటే చంద్రబాబు కూటమి తట్టుకోలేక కుట్రలు చేస్తుందని విమర్శించారు. రాబోయే కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు. సమావేశంలో అబ్దుల్ ఖారీ, అమీర్ జానీ, కరీముద్దీన్, సలీమ్, బాబుల్, హాసన్ ఆలీ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక కోటదిబ్బ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, లైన్ల వార్షిక మరమ్మతుల నిమిత్తం మంగళవారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. వెన్నవల్లివారి పేట, నవాబ్ పేట, సత్యనారాయణ పేట, బావిశెట్టి వారి పేట, నల్లదిబ్బ, కెనాల్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

59 మంది వలంటీర్ల రాజీనామా



19వ డివిజన్‌లో రాజీనామా చేసిన వలంటీర్లతో ఎమ్మెల్యే నాని, కార్పొరేటర్ నాగబాబు



18వ డివిజన్‌లో రాజీనామా చేసిన వలంటీర్లతో ఎమ్మెల్యే నాని, నాయకుడు జగదీష్

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలోని 19, 18వ డివిజన్లకు చెందిన 59 మంది వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వారంతా ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సీపీ విజయానికి తామంతా సైనికుల్లా పనిచేస్తామని చెప్పారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తమను వేధిస్తున్నారని, వలంటీర్ వ్యవస్థను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని 19వ డివిజన్ వెంకటాపురం 5వ సచివాలయం పరిధిలో రాజీనామా చేసిన 19 మంది వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు కూటమితో ప్రజలకు తీవ్ర నష్టం ఏర్పడిందని, వైఎస్సార్‌సీపీ కోసం పనిచేస్తామని 18వ డివిజన్ 39, 40వ సచివాలయం పరిధిలో రాజీనామా చేసిన 40 మంది వలంటీర్లు స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్ యర్రంశెట్టి నాగబాబు, జీవుల సోమయ్య, కంది రంగబాబు, పార్టీ నాయకులు ఇనపనూరి జగదీష్, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పాత పెద్దిరాజు ఉన్నారు.

అబ్బురపరచిన కూచిపూడి నృత్య విన్యాసాలు



చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రపంచ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో హిందూ యువజన సంఘం సోమవారం సాయంత్రం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో శాస్త్రీయ నృత్య కళారంగానికి చెందిన 11 మంది నృత్య గురువుల నిర్వహణలో 150 మందికి పైగా నృత్య విద్యార్థులు ప్రదర్శించిన నాట్య కళా ప్రదర్శనలు ప్రేక్షకుల్ని అబ్బుర పరిచాయి. తొలుత నృత్య విద్యార్థులు నటరాజ స్వామికి నాట్య విన్యాసాలతో నృత్య నీరాజనాన్ని సమర్పించారు. హిందూ యువజన సంఘం మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు జ్యోతి ప్రకాశనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నృత్య ప్రదర్శనల అనంతరం నృత్య గురువులను హిందూ యువజన సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కళారత్న కేవీ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్ లునాని, ఉపాధ్యక్షుడు కేకే గుప్తా, వేమా కోటేశ్వరరావు, కార్య నిర్వాహకమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, కానాల బాల వెంకట రమేష్, ఎల్ వెంకటేశ్వరరావు, నాట్య విదుషీమణి ఎ.పార్వతి రామచంద్రన్, గుడిపాటి లలితా శర్మ, నాట్యాచార్య దువ్వి హేమ సుందర్, ఎం సూర్యనారాయణ యాదవ్, నాట్యాచార్యులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	28	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	24	చిక్కుడు కాయలు	88
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	48
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	04, 06
బెండకాయలు	24	కంద	64
పచ్చిమిర్చి	48	బీట్‌రూట్	32
కాకర కాయలు	30-36	కీరా దోస	30
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	152
బీరకాయలు (పందిరి)	34	అల్లం	170
క్యాబేజీ	34	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	34-50	పాలకూర	12
దొండకాయలు	30	చుక్కకూర	12
బంగాళదుంపలు	32	తోటకూర	10
ఉల్లిపాయలు	24	గోంగూర	07
గోరుచిక్కుడు	38	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణీ	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	64
పొట్లకాయ(1)	15-20	చిలకదదుంప	34

ఏలూరు.. వైఎస్సార్ సీపీ ప్రచార హోరు

ఇంటింటికి వెళ్లి పథకాలను వివరిస్తున్న నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా మరోసారి ఎగురవేయటం ఖాయమని, ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఏలూరు నగరంలో పార్టీ నేతలు సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి విజయాన్ని అందించాలని అభ్యర్థించారు. 35వ డివిజన్‌లో నగర డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ నాయకులు కాగని అచ్చిబాబు, గేదెల సూర్యనారాయణ, కొత్తల చంద్రశేఖర్, యడ్ల కృష్ణ, బంకూరు వీరబాబు, సామంతుల రామారావు తదితరులు ఉన్నారు.

- సుంకరవారి తోటలో పార్టీ క్లస్టర్-1 అధ్యక్షులు సుంకర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. చంద్రబాబు మోసపు మాటలు నమ్మవద్దని కోరారు.
- శాంతినగర్‌లో పార్టీ లీగల్‌సెల్ ప్రత్తిపాటి తంబి, ప్రత్తిపాటి సిరి ఆధ్వర్యంలో రాజీనామా చేసిన వలంటీర్లు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్‌గుర్తుపై రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.
- 45వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ ఇలియాస్ పాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పసుపులేటి దినేష్, పార్టీ నాయకులు ఉన్నారు.
- 9వ డివిజన్‌లో కార్పొరేటర్ సబ్బన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 20వ డివిజన్‌లో కార్పొరేటర్ గూడూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పిల్లంగోళ్ల సత్యదేవ్ ఇంటింటా ప్రచారం చేశారు. 13వ డివిజన్‌లో పార్టీ యువజన విభాగం నగర అధ్యక్షుడు నిడికొండ నరేంద్ర ఆధ్వర్యంలో వైఎస్సార్ కాలనీ, వెంకటాపురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



35వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం



శాంతినగర్ ప్రాంతంలో ప్రచారం చేస్తున్న ప్రత్తిపాటి సిరి, వలంటీర్లు



6వ డివిజన్‌లో మహిళలకు పథకాలను వివరిస్తున్న చంద్రశేఖర్



45వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఇలియాస్ పాషా



20వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న పిల్లంగోళ్ల సత్యదేవ్



9వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబ్బన శ్రీనివాస్



13వ డివిజన్‌లో పథకాలను వివరిస్తున్న నరేంద్ర

విస్తృతంగా వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం

ఏలూరు రూరల్ : వైఎస్సార్ సీపీ నాయకులు ఏలూరు నగరంలో సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. 15వ డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము ఆధ్వర్యంలో యువకులు, మహిళలు అప్పలస్వామికాలనీ పరిసరాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. దుకాణాలు, చేతి వృత్తిదారులను కలిసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటి స్థలంతోపాటు జగనన్న చేయూత పథకం ద్వారా రూ.10 వేలు రుణం అందుకుని హోటల్ పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాని లబ్ధిదారురాలు వరలక్ష్మి నాయకులు తెలిపింది. తన బిడ్డల చదువు కోసం జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకం ద్వారా నగదు అందిస్తున్నారని హెయిర్ సెలూన్ నిర్వాహకుడు మోహన్ ఆనందం వ్యక్తం చేశారు. బూరాయిగూడెంలో మాజీ వార్డు సభ్యుడు కాటి దాసు ఆధ్వర్యంలో కాకి సాగర్, బండి తంబి, డి.జోజిబాబు, రాంబాబు, నాగు తదితరులు ప్రచారం నిర్వహించారు. పథకాల అమలు కోసం మరోసారి వైఎస్సార్ సీపీనే గెలిపించాలని మహిళలను కోరారు.



15వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ తంగెళ్ల రాము



జగనన్న చేదోడు లబ్ధిదారు వరలక్ష్మికి బ్రోచర్ ఇస్తున్న నాయకులు



అప్పలస్వామికాలనీలో పార్టీ నాయకుల ప్రచారం



బూరాయిగూడెంలో ప్రచారం చేస్తున్న కాటి దాసు, తదితరులు